నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, ఏప్రిల్ 4: వేసవి పనుల్లో భాగంగా ఖాజా బాగ్ కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 4 వరకు 11కేవీ లక్ష్మీ నగర్ పరిధిలో లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు చంపాపేట సెక్షన్ ఏఈ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. 11 కేవీ కృష్ణానగర్ ఫీడర్ పరిధిలోరెడ్డి కాలనీ, కృష్ణానగర్, వినయ్‌నగర్ కాలనీ, ఎన్ఎస్ఆర్ కాలనీ, బీఎస్ఎన్ఎల్ క్వార్టర్స్, చంపాపేట, శ్రీనివాస నగర్, బాలాజీ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు

ముంపు ప్రాంతాల్లో కార్పొరేటర్ పర్యటన

ముంపు ప్రాంతాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి

సైదాబాద్, ఏప్రిల్ 4: ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఏపీ ఏయూ కాలనీలోని ముంపు ప్రాంతాలను శుక్రవారం హైదరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి జలమండలి, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిపాటి వర్షానికే ఎగువ ప్రాంతం నుంచి నీరు కాలనీలోకి వచ్చి ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు కార్పొరేటర్ దృష్టికి తెచ్చారని తెలిపారు. సమస్య తీవ్రత దృష్ట్యా ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఏయూ కాలనీ అధ్యక్షులు మడిగల విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి వెంకట్ రెడ్డి, ఏఈ వెంకన్న, జలమండలి మేనేజర్ శ్రావణ్ కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుంతల మయంగా రోడ్లు

బడంగ్‌పేట, ఏప్రిల్ 4: అకాల వర్షంతో రోడ్లన్నీ గుంతల మయంగా మారాయి. చిన్నపాటి వర్షానికి రోడ్లు గుంతల మాయంగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయాలన్న ఆలోచనను అధికారులు మర్చిపోయారు. ఈ గోతులు ఇలాగనే ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వాహనదారులు వాపోతున్నారు. నాదర్‌గుల్ నుంచి బడంగ్‌పేట్, మీర్ పేట్ నుంచి అల్మాస్ గూడ రోడ్లు గుంతల మయంగా మారినట్టు స్థానికులు పేర్కొంటున్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే అధికారులు గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

సీతారాముల కల్యాణానికి ఆహ్వానం

● ఎమ్మెల్యేలు సబితాఇంద్రారెడ్డి, దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఆహ్వానాన్ని అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు

సీతారాముల కల్యాణ ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి అందజేస్తున్న ఈవో లావణ్య

చంపాపేట, ఏప్రిల్ 4: చంపాపేట డివిజన్ పరిధి కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించే శ్రీరామనవమి సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొనాలని ఆలయ కార్య నిర్వహణాధికారి లావణ్య ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని ఆయన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి వెంకటయ్య, అర్చకులు సంతోష్, ముత్యాల శర్మ, పవన్ మాజీ ధర్మకర్త మధుసాగర్ పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో..

బడంగ్‌పేట్: మీర్‌పేట్ ప్రగతి కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ సీతారామలక్ష్మణ రామలింగేశ్వర దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ఓ ప్రకటనలో తెలిపారు. ఆది వారం ఉదయం దేవాలయంలో సీతారాముల వారి కల్యాణం అనంతరం అన్నప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని కోరారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకావాలని మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డికి విజయలక్ష్మి తదితరులు కోరారు.

శోభాయాత్రను విజయవంతం చేయాలి

శోభాయాత్ర కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న భక్తులు

మన్సూరాబాద్, ఏప్రిల్ 4: శ్రీరామనవమిని పురస్కరించుకొని మన్సూరాబాద్, జడ్జెస్ కాలనీలోని గోశాల నుంచి ప్రారంభమయ్యే శోభాయాత్ర బైక్‌ర్యాలీలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనాలని గోశాల సభ్యులు కోరారు. శోభాయాత్ర కరపత్రాన్ని మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలోని శివాలయం ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటలకు జడ్జెస్ కాలనీ నుంచి బైక్ ర్యాలీ ప్రారంభమై బాలాపూర్‌లోని దేవతలగుట్ట శ్రీ స్వయంభూ హనుమాన్ దేవస్థానానికి చేరుకుంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్జెస్ కాలనీ శివాలయం గోశాల సభ్యులు గోరకంటి వినోద్ కుమార్, గో విండ్ రెడ్డి, వెంకటేశం, గోపీనాథ్ పాల్గొన్నారు.

రిటైర్డ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

డిపో ఎదుట ధర్నా చేస్తున్న రిటైర్డ్ కార్మికులు, సీఐటీయూ నేతలు

హయత్ నగర్, ఏప్రిల్ 4 : తెలంగాణ ప్రభుత్వం రిటైర్డ్ ఆర్టీసీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఆర్టీసీ హయత్ నగర్ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీ సంస్థలో దశాబ్దాల కాలం సంస్థ అభివృద్ధి కోసం రక్తం చెమటగా మార్చి పనిచేసి వయసు పరిమితుల రీత్యా సంస్థ నుంచి ఉద్యోగ విరమణ చేసి జీవనం సాగిస్తున్న రిటైర్డ్ కార్మికులు రాష్ట్రంలో దాదాపు 24 వేల మంది ఉన్నారని తెలిపారు. వారు పనిచేసిన కాలంలో చాలీచాలని జీతాలతో సంస్థ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. వారు ఉద్యోగ విరమణ చేసిన అనంతరం ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వ పెన్షన్ స్కీం లేదన్నారు. ఈపీఎస్ ద్వారానే వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చి కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. వారికి కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, దానికి డీఏ కూడా కలపాలని కోరారు. 2022 లో నవంబర్ 4న సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి అర్హులైన అందరికీ హయ్యర్ పెన్షన్ చెల్లించాలన్నారు. చట్ట విరుద్ధంగా అమలు చేస్తున్న హయ్యర్ పెన్షన్ లో దామాషా పద్ధతిని రద్దు చేయాలని, చట్టం ప్రకారం రావలసిన పెన్షన్ చెల్లించాలన్నారు. హయ్యర్ పెన్షన్ కోసం రికవరీ చేసి రిజెక్ట్ చేయబడ్డ 16,037 మంది కి రావాల్సిన డబ్బులు చక్రవడ్డీతో చెల్లించాలన్నారు. 2017 పే స్కేలును అమలు చేసి ఏరియర్స్ ని వెంటనే చెల్లించాలని 2013, 2017 పే స్కేల్ కు సంబంధించి ఈపీఎస్ కంట్రిబ్యూషన్ చెల్లించి రివైజ్డ్ పీపీఓ లు కోసం కృషి చేయాలన్నారు. 2021 పే స్కేల్ ప్రకటించి ఏరియర్స్ తో సహా వెంటనే చెల్లించాలని, మెడికల్ అటెండెన్స్ సంబంధించి సర్కులర్ 15/2024, 20/27/ 2024 పేరా నంబర్ 5, 6 ,7 ,8 లను తొలగించి రిటైర్ ఉద్యోగులకు వైద్య సదుపాయాల కల్పించాలన్నారు. రిటైర్డ్ ఎంప్లాయిస్ మెడికల్ ఫెసిలిటీ స్కీమ్ ఉద్యోగికి రూ.10 లక్షల పెంచి ఉమ్మడిగా రూ.20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. నాయకులు, బీజేఎం రెడ్డి, దానయ్య, పీఎస్ నారాయణ, జనార్దన్, జయరాం, సామెల్, సౌరయ్య,రాజ్యం పాల్గొన్నారు.

భక్తులకు ఇబ్బందులు ఉండొద్దు

మాట్లాడుతున్న సీఐ సైదిరెడ్డి

ఎల్బీనగర్, ఏప్రిల్ 4: శ్రీరామనవమి సందర్భంగా సరూర్‌నగర్ పీఎస్ లిమిట్స్ లోని టెంపుల్ నిర్వాహకులతో సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సైదిరెడ్డి సమావేశం నిర్వహించారు. శ్రీరామనవమి రోజున జరిగే కార్యక్రమాల గురించి కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. అందులో భాగంగా గుడి బయట కల్యాణ మండపాలను పాదచారులకు వాహనదారులకు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేసుకోవాలని, ఊరేగింపు జరిగే టప్పుడు ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా చూసుకో వాలని, కల్యాణ మండపాల వద్ద ఊరేగింపులో ఎటువంటి డీజే సౌండ్ పెట్టరాదని సూచించారు. భక్తుల భద్రత పై సరియైన ఏర్పాట్లు, తగిన జాగ్రత్తలు చేసుకోగలరని సుచించారు. ఈ సమావేశంలో నిర్వాహకులు, ఎస్ఐ మారయ్య, మహేందర్, గంగాధర్ రెడ్డి, లక్ష్మణ్ , కిషన్ పాల్గొన్నారు.

సర్వే చేసిన వారికి డబ్బులు చెల్లించండి

ధర్నా చేస్తున్న ఎన్యూమరేటర్లు

ఎల్బీనగర్, ఏప్రిల్ 4: కులగణన సర్వే చేసిన వారికి డబ్బులు చెల్లించాలని కోరుతూ గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సరూర్ నగర్ కార్యాలయం ఎదుట కులగణన సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లు, రిసోర్స్ పర్సన్లు ఆందోళనకు దిగారు. సర్వే చేసి ఆరు నెలలు కావస్తున్న ఇంత వరకు ప్రభుత్వం ఇస్తానన్న డబ్బులు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడిగితే రేపు, మాపు అంటూ కాలం వెళ్లదీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజ్ స్టూడెంట్లు, గృహిణిలు, పొదుపు సంఘాల మహిళలు ఈ సర్వేలో పాల్గొన్నారని వారికి ఇప్పటి వరకు ప్రభుత్వం చెల్లిస్తానన్న రూ. 10,000 ఇవ్వలేదని 10 శాతం మందికే డబ్బులు చెల్లించారని ఇంకా 90శాతం మందికి అకౌం ట్ లో జమ కాలేదని తెలిపారు. ప్ర భుత్వం అవసరానికి తమతో పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్ర భుత్వం స్పందించి వెంటనే డబ్బులు ఇవ్వాలని కోరారు.

'బీజేపీ నిజస్వరూపం బయట పెట్టాలి'

పహడీ షరీఫ్ ఏప్రిల్ 4: ప్రశాంతంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అభివృద్ధి చేయకుండా ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్న బీజేపీ నిజ స్వరూపం బయట పెట్టడానికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి కిచెన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం జల్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మరాఠాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల తో సంవిధాన్ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిచ్చ న్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ సంపూర్ణమైన మెజార్టీ సాధించి ఉంటే రాజ్యాంగం మారడమే కాకుండా, కరెన్సీ నోట్ల పైన గాం ధీ చిత్రం కూడా మారి ఉండేదన్నారు. నాయకులు. వినోద్ కుమార్, దేప భాస్కర్ రెడ్డి, మాజీ మేయర్ పారిజాత నరసింహారెడ్డి, జహంగీర్ , మన్న రవికుమార్,నవీన్ గౌడ్, లక్ష్మీనారాయణ, యూసుఫ్‌ఖాద్రీ, జహిరొద్దీన్, శ్రీనివాస్, యాదగిరి, రవూఫ్, నేతలు నసీం సుల్తానా, ఆస్మ బేగం, రహమక్ ఉన్నీసా, శాకెరా బేగం తదితరులు పాల్గొన్నారు

వేంకటేశ్వర కాలనీలో చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభించి నీటిని అందజేస్తున్న కాలనీ సభ్యులు

ఆర్కేపురం, ఏప్రిల్ 4 : చలివేంద్రాలు బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఎంతగానో దోడద పడతాయని వేంకటేశ్వర కాలనీ అధ్యక్షుడు గండు ధనం రెడ్డి తెలిపారు. కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో బాటసారులు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షుడు మరోజు శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి కనకరావు, కోశాధికారి సాయి కిరణ్, శాంతి ప్రసాద్, మాధవ రెడ్డి, బాల్‌రాజ్‌గుప్తా, సుధాకర్, నరేశ్, కిరణ్, రవికుమార్, సాయి కృష్ణ, మాధవ రావు, విజయ కుమార్‌పాల్గొన్నారు.

ఇంధన వనరులు ఏర్పాటు చేసుకోవాలి

నేదునూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో మాట్లాడుతున్న మెరీనా

కందుకూరు ,ఏప్రిల్ 4 ప్రత్యామ్నాయ ఇంధన వనరులను ఏర్పాటు చేసుకోవాలని అమెజాన్ సంస్థ గ్లోబల్ హెడ్ మెరీనా తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని నేదునూరు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోలార్ పరికరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు ఉపయోగపడే విధంగా సూర్య రశ్మి ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ ప్యానల్ పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ లేని సమయంలో ఇది ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులు విద్యుత్ లేని సమయంలో అవస్థలు పడుతున్నారని గుర్తించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు తాము కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో అమెజాన్ కార్యకర్త అభిషేక్, క్లస్టర్ హెచ్ఎం విజయ శర్మ ,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస శర్మ, ఉపాధ్యాయులు సురేశ్, వెంకటేశ్, గ్లోరీ, శాంతకుమారి, కౌసల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

డబ్బులు లాక్కొంటున్న నిందితుడి అరెస్ట్

ఎల్బీనగర్, ఏప్రిల్ 4: వ్యక్తులను ఆపి నా డబ్బులు లాక్కుని పోతున్నావా అంటూ అటెన్షన్ డైవర్షన్ చేయడం, బెదిరించడం ద్వారా డబ్బులు గుంజి తప్పించుకుని తిరుగుతున్న నిందితుడిని చైతన్యపురి పోలీసులు అరెస్టు చేశారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కథనం ప్రకారం.. బండ్లగూడ మహ్మద్ నగర్‌కు చెందిన మీర్జా ఆజమ్ బేగ్ ప్రజలను డైవర్షన్ చేయడంతో పాటుగా బెదిరింపులకు గురి చేసి వారి వద్ద నుంచి నగదును గుంజుకుని తప్పించుకుని తిరుగుతున్నాడు. మార్చి 28న నేరేళ్ల వెంకట లక్ష్మీనారాయణ తన బొలేరో వాహనంలో ఎల్బీనగర్ నుంచి ఉప్పల్ వైపు వెళ్తుండగా నాగోలు ఫ్లై ఓవర్ వద్దకు రాగానే మీర్జా ఆజమ్ బేగ్ వెనుక నుంచి వచ్చి కారు ఆపి నా డబ్బులు ఎందుకు తీసుకున్నావని మభ్యపెట్టి, బెదిరించి రూ. 8,500 నగదును లాక్కుని వెళ్లిపోయాడు. బాధితుడు చైతన్యపురి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని సీసీ పుటేజీల ఆధారంగా ట్రేస్ చేసి బండ్లగూడలో పట్టుకున్నారు. మీర్జా ఆజమ్ బేగ్‌ను విచారించగా చైతన్యపురి, సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు కేసుల్లో , గతంలో వనస్థలిపురం, చాంద్రాయణగుట్ట, సైదాబాద్, రాజేంద్రనగర్, సంతోష్‌నగర్, మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మరో 11 కేసుల్లో ఉన్నట్లు తేలింది. నిందితుడి నుంచి వాహనం, రెండు వేల నగదును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు.

కల్యాణ మహోత్సవ పత్రిక ఆవిష్కరణ

మహోత్సవ పత్రికను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

సైదాబాద్, ఏప్రిల్ 4:పాతబస్తీలో వైభవంగా ఉప్పరిగూడ శ్రీ రామ భక్త సమాజం ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవ పత్రికను శుక్రవారం ఆలయ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప్పర్‌గూడలో జరిగే శ్రీరామనవమి వేడుకలు, సీతారాముల కల్యాణోత్సవం జంట నగరాల్లోని ప్రసిద్ధి చెందిందన్నారు. శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని శ్రీ రామభక్త సమాజం అధ్యక్షుడు రాజు యాదవ్, సంపత్ యాదవ్, నిరంజన్ యాదవ్, ధనరాజ్ యాదవ్, వీరేశ్ యాదవ్, గోపి యాదవ్, ప్రమోద్ కుమార్, అజయ్ యాదవ్, క్రాంతి యాదవ్, ప్రవీణ్ యాదవ్ తెలిపారు.

డ్రైనేజీ కాలువలో వ్యర్థాలు తొలగింపు

పనులను పరిశీలిస్తున్న అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ – 2 డీసీపీ అశోక్

మలక్ పేట ఏప్రిల్ 4: మలక్‌పేట రైల్వే స్టేషన్ వద్ద కొత్తగా నిర్మించిన ఆర్‌యూబీ వినియోగంలోకి వస్తే చాదర్ ఘాట్, మలక్ పేట రైల్వే స్టేషన్, నల్గొండ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారం కానుందని అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ – 2 డీసీపీ అశోక్ అన్నారు. గురువారం కురిసిన భారీ వర్షానికి కొత్త ఆర్‌యూబీ వద్ద నాలాలో వ్యర్థాలు పేరుకుపోయి వర్షం నీరు బయటికి పోక ఆర్ యూబీ మునిగి వాహనాల రాక, పోకలకు ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో సమస్యను పరిష్కరించాలని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో మలక్ పేట ట్రాఫిక్ పోలీస్ అధికారులు శుక్రవారం నాలాలో వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు. నాలాపై వేసిన స్లాబు ఎత్తుగా లేకపోవడంతో మురికి, వరద నీటిలో కొట్టుకు వచ్చిన వ్యర్థాలు అన్ని కొత్తగా వేసిన స్లాబ్ కింద పేరుకుపోయి నాలా మూసుకుపోయింది. దీంతో వర్షం నీరు బయటకు పోకుండా ఆర్ యూబీని ముంచెత్తింది. మలక్ పేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ దగ్గరుండి పనులను పర్యవేక్షించగా, అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, డీసీపీ ట్రాఫిక్– 2 అశోక్, ఏసీపీ చంద్ర కుమార్ లు ఆర్‌యూబీ ని సందర్శించి పనులను పరిశీలించారు. అడిషనల్ డీసీపీ రవీందర్ రెడ్డి, ట్రాఫిక్ – 2 డీసీపీ అశోక్ మాట్లాడుతూ కొత్త ఆర్‌యూబీ పనులు దాదాపుగా పూర్తయ్యాయని త్వరలోనే వినియోగంలోకి తెస్తామని అన్నారు. కొత్త ఆర్‌యూబీ వినియోగంలోకి వస్తే మలక్ పేట ఆర్‌యూబీ, చాదర్ ఘాట్, నల్గొండ చౌరస్తాల వద్ద ట్రాఫిక్ సమస్యకు తెరపడనుందని వారు తెలిపారు. పాత మలక్ పేట డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ పాల్గొన్నారు.

వరద నీరు తొలగింపు

ముషీరాబాద్, ఏప్రిల్ 4: అడిక్ మెట్ డివిజన్ పద్మకాలనీలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ శుక్రవారం పర్యటించారు. వరద నీరు చేరడంతో కాలనీ జలమయమైంది. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో స్థానికులు ఇబ్బందులు పడగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అధికారుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. ఇచ్చారు.

మట్టి, వ్యర్థాలు తొలగింపు

వ్యర్థాలను తొలగింపజేస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్ పేట, ఏప్రిల్ 4: కుండ పోత వర్షానికి డ్రైనేజీ మ్యాన్ హోల్లు పొంగి పొర్లటంతో కాలనీల్లోని రహదారులపై పేరుకుపోయిన మట్టి, వ్యర్థాలను శుక్రవారం కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూదన్ రెడ్డి తొలగింపజేశారు. భారీ వర్షానికి ముసారాంబాగ్ సాయి నగర్ కాలనీలోనీ వర్షం నీటి కాలువపై ఉన్న మ్యాన్ హోల్ అన్ని పొంగటంతో కాలనీలో మట్టి, బురద వ్యర్థాలు మేట వేశాయి. రాకపోకలకు ఇబ్బందిగా మారడంతో కాలనీల ప్రజలు విషయాన్ని కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లగా, శుక్రవారం ఆమె ఇంజనీరింగ్ విభాగం అధికారులు, పారిశుధ్య సిబ్బందితో సమన్వయం చేసి తొలగింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షానికి డివిజన్‌లోని అనేక కాలనీల్లో రహదారులు అస్తవ్యస్తంగా తయారయ్యాయని, మురికి, బురద మట్టితో నిండిపోయాయని తెలిపారు. ఆదివారం శ్రీరామనవమి పండుగ ఉన్నందున కాలనీ వాసులకు, ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా శనివారం వరకు డివిజన్‌లోని అన్ని కాలనీల్లో చెత్త, మట్టి, మురికి వ్యర్థాలను తొలగించాలని పారిశుధ్య సిబ్బంది ఆదేశించడం జరిగిందని ఆమె తెలిపారు. ఉత్సవాల నేపథ్యంలో ఎక్కడ అపరిశుభ్రతకు తావు లేకుండా అన్ని రహదారులను శుభ్రం చేయిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శరత్ , సైట్ ఇంజినీర్ ఏడుకొండలు, సూపర్‌వైజర్ సుభాష్, కాలనీవాసులు వినోద్, సురేందర్, ఉమేశ్ రామ్ శ్రీవత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

వార్షికోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కందుకూరు ,ఏప్రిల్ 4: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరిత తెలిపారు. మండల పరిధిలోని నేదునూరులో గల మండల ప్రభుత్వ మోడల్ కళాశాల వార్షికోత్సవంలో పాల్గొన్నారు. అదేవిధంగా ఇంటర్, పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు వివిధ నృత్యాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆట పాటలను చూసి తల్లిదండ్రులు ఆనందపడ్డారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రిన్సిపాల్ విష్ణు ప్రియ, అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు లోను కాకుండా ఉండాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు లోనైతే బంగారు భవిష్యత్ నాశనం అవుతుందని పేర్కొన్నారు. బాలికలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. అనంతరం ఎంఈఓ నరసింహ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిని విద్యార్థుల ప్రగతిని కొనియాడారు. కార్యక్రమంలో కందుకూరు పోలీస్ స్టేషన్ ఎస్సై సైదులు ,పోషక ఆహార నిపుణులు రవీందర్ రెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ కోఆర్డినేటర్ మాధవరెడ్డి ,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే బలాల

సైదాబాద్, ఏప్రిల్ 4: మలక్ పేట నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల కు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాతబస్తీలోని పంజేషా లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మలక్ పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బలాల అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారందరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. 55 మంది లబ్ధిదారులకు రూ. 23 లక్షల విలువైన చెక్కులను అందజేశామని ఆయన పేర్కొన్నారు.

కెనడా రేడియోలో అశోక్ చక్రవర్తి కవిత ప్రసారం

సైదాబాద్, ఏప్రిల్ 4: అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా సైదాబాద్‌కు చెందిన ప్రముఖ ఆంగ్ల కవి అశోక్ చక్రవర్తి ఆంగ్లంలో రచించిన కవిత ప్రపంచ కవులతో ఆదరణ లభించింది. కెనడా దేశపు రేడియో కేంద్రం వరల్డ్ పోయెట్రీ ఆఫ్ కేఫ్‌లో అశోక్ చక్రవర్తి రచించిన ట్రాన్స్ ఫార్మేషన్ అనే కవిత ప్రసారమైందని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రేడియో కేంద్రం ప్రసారాలు ప్రపంచవ్యాప్తంగా 180 దేశాల్లో ప్రసారం కానున్నాయని అన్నారు. ఈ సంస్థ మార్చి 21న అంతర్జాతీయ కవితా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన కవులు రచించిన ఉత్తమ కవితలను ఎంపిక చేసి ప్రసారం చేసింది. ఇందులో భాగంగా అశోక్ చక్రవర్తి రచించిన కవితను ఎంపిక చేసి ప్రసారం చేశారు. అశోక చక్ర